ఘనంగా మాజీ మంత్రి పొన్నాల బర్త్ డే

మహా అన్నదానం.. దివ్యాంగుడికి ఆర్థికసాయం

అన్నదానం చేస్తున్న పొన్నాల యువసేన ప్రతినిధులు

జనగామ, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య బర్త్ డే సందర్భంగా గురువారం బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓ దివ్యాంగుడికి రూ.6వేల ఆర్థిక సాయాన్ని అందించారు. హైదరాబాద్‌లో ఉండేందుకు వసతి లేక ప్రైవేట్ ఉద్యోగంలో చేరలేని పరిస్థితిలో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అతడికి మాజీ మంత్రి పొన్నాల చేయూతనిచ్చారు. ఉన్నత చదువులు చదివి రెండు సార్లు గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణుడైన పాలకుర్తికి చెందిన ఏనుగుతల నాగరాజు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో చేరేందుకు నెలరోజుల వసతి గృహచార్జీల కోసం ఇబ్బంది పడుతున్నాడు. అనుచరుల ద్వారా తెలుసుకున్న పొన్నాల తన పుట్టినరోజును సందర్భంగా గురువారం రూ.6వేల ఆర్థికసాయాన్ని అందించారు. పొన్నాల యువసేన ఆధ్వర్యంలో జనగామ చౌరస్తాలో కేక్ కట్ చేసి అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, నీల రాంమనోహర్, నీల యాదగిరి, మల్లిగారి రాజు, ఎండీ అన్వర్, ఎండీ మాజీద్, గుర్రం నాగరాజు, గురువయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగమళ్ల శ్రీనివాస్, దేవరాయ నాగరాజు, ఉడుగుల నర్సింహులు, పానుగంటి ప్రవీణ్, కొన్నె మహేందర్‌రెడ్డి, సాలెంద్ర శ్రీనివాస్, పరశురాములు శ్రీనివాస్‌రెడ్డి, బిర్రు నరసింహులు, నరేశ్‌గౌడ్, మూడ శ్రీనివాస్, యాట క్రాంతి కుమార్, సొడ మహేశ్, ఊళ్లేంగుల సందీప్, బాల్నే నరేశ్, ఎండీ ఫయాజ్ సుల్తాన్, గోవిందర్‌రెడ్డి, రఘుతాకూర్, రాజ్‌కుమార్, కొలనుపాక శివరాజ్, ఎండీ అజామ్, ఎండీ అలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సింగరాజుపల్లిలో బెల్టుషాపులపై నిషేధం

తీర్మానించిన గ్రామస్తులు. ఈనెల 25నుంచి అమలు

గ్రామసభలో పాల్గొన్న ఓయూ జాక్ నాయకులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 15: మద్యం, గంజాయి, గుట్కా వంటి మత్తుపదార్థాల వల్ల కుటుంబాలు ఆర్థికంగా చిద్రమవుతున్నాయని ఉస్మానియా యూనివర్సిటీ జాక్ నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి అన్నారు. సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ వద్ద గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో బెల్టుషాపులను నిషేధిస్తూ తీర్మానం చేశారు. గ్రామంలోని మహిళలు హాజరుకాగా మద్దతు పలికారు. పలువురు మాట్లాడుతూ మద్యానికి బానిసైన పురుషులు ఆడవారిపై క్రూరంగా ప్రవర్తిస్తున్నారని, మద్యం తాగి అనేకమంది మృతిచెందడం వల్ల మహిళలు విధవరాళ్లుగా మారి ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిసై చెడుమార్గాలు పడుతున్నారని, బెల్ట్‌షాపుల నిషేధంతో దీ న్ని కొంతైనా అడ్డుకోవచ్చన్నారు. బెల్ట్‌షాపుల నిర్వాహకులు తమ వద్ద ఉన్న మద్యాన్ని ఈనెల 25వ తేదీలోగా పూర్తిగా అమ్ముకోవాలని, ఆ రోజు నుంచి నిషేధం అమలవుతుందని తీర్మానించారు. మరోవైపు ఎక్సైజ్‌శాఖ బెల్టుషాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వైస్ ఎంపీపీ కత్తుల విజయకుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంపత్‌కుమార్, పాఠశాల హెచ్ఎం కళావతి, వైద్యురాలు జెస్సిక, ఏఎన్ఎం దేవేంద్ర, నాయకులు కొండా మల్లారెడ్డి, నల్ల యాదగిరి, తాళ్లపల్లి వేణు, మహిళా నాయకులు రాపాక యాదమ్మ, నల్ల శాంతమ్మ, రాపాక సోమనర్సమ్మ, కత్తుల మంజుల, మంద లక్ష్మి, జోగు భాగ్యమ్మ, అటికం రేణుక, జాటోత్ లక్ష్మి, పల్లపు లక్ష్మి, అన్నారపు లింగమ్మ, అనిత పాల్గొన్నారు.

నెల్లుట్లను సందర్శించిన ఎన్ఆర్ఎల్ఎం బృందం

లింగాలఘనపురం, ఫిబ్రవరి 15: మండలంలోని నెల్లుట్లలో మహిళా సమాఖ్యలను ఐదు రాష్ట్రాలకు చెందిన ఎన్ఆర్ఎల్ఎం (నేషనల్ రూరల్ లైవ్ ఉడ్ మిషనరీ) (జాతీయ గ్రామీణ జీవన ఉపాధి మిషన్) బృందం గురువారం సందర్శించింది. మహిళలు సంఘాలను ఏర్పాటు చేసుకుని సాధిస్తున్న ప్రగతి, జీవన విధానాల్లో జరుగుతున్న మార్పులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. తమ రాష్ట్రాల్లోనూ సంఘాలను ఏర్పాటు చేసి, బలోపేతానికి తగిన చర్యలు తీసుకుని, ఇక్కడి విధానాలను చేపడతామన్నారు. ఒడిశా, ఆంధ్రప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన 23 మంది అధికారులు గల బృందం సందర్శించింది. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప, డీపీఎం సమ్మక్క, ఏపీఎం శంకరయ్య, సీసీలు శ్రీకాంత్‌రెడ్డి, మల్లేశం, వెంకట్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీధర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు సంధ్య, వీవోఏలు రేవతి, జ్యోతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437

CHANGE OF NAME

★I, MIRZA ABDUL BAIG, R/o. 13-3-97/3, Patak Street, Matewada, Warangal, TS. Hence forth shall be known as MIRZA AFZAL BAIG, S/o. Mirza Yakoob Baig.
NT-311759

★I, RAFIQ SULTANA, R/o. 13-3-97/3, Patak Street, Matewada, Warangal, TS. Hence forth shall be known as RAFEEQ SULTHANA, W/o. Mirza Afzal Baig.
NT-311759

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

'కరెన్సీపై అంబేద్కర్ ఫొటో' కోసం కేటీఆర్‌కు వినతి

జనగామ, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ) : ఆర్‌బీఐ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫొటో కరెన్సీ నోట్లపై ముద్రించాలనే అంశాన్ని అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రస్తావించాలని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను గురువారం అసెంబ్లీ ఆవరణలో కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ సాధనకు కట్టుబడి ఉన్నామని, తప్పకుండా అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఘనత తమదేనన్నారు. కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బైరపాక బెంజిమెన్, కాశీం పడేం, అనిల్, గ్యాదరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుక్‌ల సమస్యను పరిష్కరించిన ఎంపీపీ

లింగాలఘనపురం, ఫిబ్రవరి 15: మండలంలోని బండ్లగూడెం కస్తూర్బా బాలిక విద్యాలయంలో ఉన్న ప్రధాన సమస్యను ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి చొరవ తీసుకుని గురువారం పరిష్కరించారు. పాఠశాలలో విద్యార్థినులకు వంట చేసేందుకు కుక్‌లు లేరు. ఈ విషయంపై ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి పాఠశాలను సందర్శించారు. పాఠశాల సిబ్బందిని సమస్యపై అడిగి తెలుసుకున్నారు. గతంలో అసిస్టెంట్ కుక్ కోసం ఇచ్చిన నోటిఫికేషన్‌లో సెలక్ట్ అయిన వారితో మాట్లాడి, ఆసక్తి ఉన్న ఇద్దరికి కలెక్టర్ ద్వారా ఉత్తర్వులు ఇప్పించాలని నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఎస్‌వో అన్నపూర్ణ, సూపరింటెండెంట్ సీతారాంనాయుడు, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అంచనా బడ్జెట్‌కు ఆమోదం

ఆదాయం రూ.27.43కోట్లు.. వ్యయం రూ.27.43కోట్లు

సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ ఫ్లోర్‌లీడర్ హరిశ్చంద్రగుప్తా

జనగామ, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): జనగామ మున్సిపల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సవరణ బడ్జెట్ సహా 2024-2025 ఆర్థికసంవత్సరం అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. రానున్న ఏడాది ఆదాయం రూ.2743.05లక్షలు ఉంటుందని తేల్చి, సొంత వనరుల ద్వారా రూ.11.77కోట్లు ఉంటుందని అంచనా వేశారు. వ్యయం రూ.2743.03 లక్షలు వస్తుందని అంచనా వేసి రూ.2లక్షల మిగులు బడ్జెట్ చూపారు. గురువారం చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన ప్రత్యేక సమావేశంలో అదనపు (స్థానిక సంస్థలు) కలెక్టర్ పింకేశ్‌కుమార్ పాల్గొన్నారు. సొంత వనరుల ద్వారా రూ.11.77కోట్లు, అసైన్డ్ రెవెన్యూ పద్దు కింద రూ.1.80కోట్లుగా చూపారు.

తగ్గుతున్న ఆదాయం

2018-19 నుంచి ఇప్పటివరకు మున్సిపల్ ఆదాయ, వ్యయ లెక్కలను గమనిస్తే రావాల్సిన ఆదాయం క్రమేణా తగ్గుతుండటంతో అంచనాలు తలకిందులవుతున్నాయి. 2019-20లో రూ.38.69కోట్ల అంచనా బడ్జెట్ కాస్త 2022-23లో రూ.34.16కోట్లకు, గత ఏడాది రూ.20.07కోట్లకు పడిపోయింది. ఈసారి రూ.7.35కోట్ల అధిక ఆదాయ, వ్యయం ఉంటుందని లెక్కలు వేశారు. గత ఏడాది అంచనా ఆదాయంలో 50శాతం మాత్రమే లభించగా, గృహ నిర్మాణ అనుమతుల ద్వారా నేరుగా రావాల్సిన ఆదాయం మున్సిపల్ ఖజానాకు చేరుతుండగా, దీనిపై ఎంతరావాలి? ఎంత వస్తుందనే లెక్కలు అధికారుల వద్ద లేకపోవడం గమనార్హం.

అంతా అంకెల గారడి

మున్సిపల్ అంచనా బడ్జెట్ అంకెల గారడి అని, పాత లెక్కలు అటూ ఇటూ మార్చి లెక్కలు చూపారని అధికార, ప్రతిపక్ష సభ్యులు పలువురు అధికారులపై మండిపడ్డారు. బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా మాట్లాడుతూ ఆస్తి పన్ను దాదాపు ఒక రూ.కోటి పెంచి చూపించారని, పన్ను పెంచిన విధానం వివరాలను వెల్లడించకుండా అంకెల మార్పు చేసి బడ్జెట్‌గా చూపారన్నారు. కొత్త నిర్మాణాలు జరిగినా వాటికి అసెస్‌మెంట్ చేయాలని గతంలో మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి స్టాంప్ డ్యూటీ రూ.కోట్ల వచ్చేదని, అది నేరుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం వల్ల మున్సిపల్‌కు ఆదాయం తగ్గిందని ఆరోపించారు. రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ మున్సిపాలిటీ ఖాతాలకు వచ్చేలా తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వం పంపాలని కోరారు. కాంగ్రెస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రామచంద్రం మాట్లాడుతూ మున్సిపల్ ఆదాయం పెరగాలంటే ట్రేడ్ లైసెన్సులు వసూలు చేయాలని, జంతు వధశాల నుంచి స్టాంపు వేసి తర్వాతే మార్కెట్‌లో నాన్‌వెజ్ అమ్మాలని కోరారు. జక్కుల అనిత మాట్లాడుతూ బడ్జెట్ కాపీలో కార్మికులకు సబ్బులు, నూనె ఇచ్చినట్టు చూపినప్పటికీ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. బీఆర్ఎస్ సభ్యులు పాండు, ఎండీ సమద్ మాట్లాడుతూ మున్సిపల్ ఆటోలకు రిజిస్ట్రేషన్ ఎందుకు చేయలేదని, దానివల్ల భవిష్యత్తులో ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. బిల్ కలెక్టర్లు పన్నుల వసూళ్లలో శ్రద్ధ వహించడం లేదన్నారు. కాంగ్రెస్ సభ్యురాలు వంగాల కల్యాణి మాట్లాడుతూ బడ్జెట్ సమావేశానికి సంబంధిత అధికారులు రాకపోవడం వల్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యురాలు వాంకుడోత్ అనిత మాట్లాడుతూ బ్లీచింగ్ పౌడర్, దోమల మందు బడ్జెట్‌లో చూపిస్తున్నారే కానీ వార్డుల్లో చల్లడం లేదన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ పి.వెంకటేశ్వర్లును సభ్యులు సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాంప్రసాద్, మేనేజర్ రాములు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధు, శ్రీకాంత్, సురేందర్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

పాలకుర్తి రూరల్: టీఎస్‌కే తండాలో సేవాలాల్ జయంతిలో హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

దేవరుప్పుల: ధరావత్ తండాలో సేవాలాల్ జయంతిని జరుపుకున్న గిరిజనులు

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 15: బంజారాల ఆరాధ్యదైవం సంతశ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పాలకుర్తి మండలకేంద్రంతోపాటు మండలంలోని తుమ్మ సముద్రంకుంట తండా, పెద్ద తండా జీపీల్లో బంజారా ఉద్యోగులు, నాయకులు నిర్వహించారు. తుమ్మసముద్రం కుంట తండా జీపీలో సంతశ్రీ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ డాక్టర్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు గిరిజన మహిళలు సంప్రదాయ పద్ధతిలో ఘనస్వాగతం పలికారు. ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. గోర్ బంజారా యూత్ అధ్యక్షుడు దారావత్ లకుపతి, ప్రధాన కార్యదర్శి దరావత్ భాస్కర్ ఆధ్వర్యంలోనూ సేవాలాల్ జయంతి నిర్వహించారు. బానోత్ మహేందర్, లకావత్ నాగరాజు, సురేశ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నిర్వహించారు. తహసీల్దార్ లావుడ్యా పూల్‌సింగ్, డాక్టర్ రవిరాథోడ్, సురేశ్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమార్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, దరావత్ బాలునాయక్ పాల్గొన్నారు.

ధరావత్ తండాలో..

దేవరుప్పుల: ధరావత్ తండాలో సేవాలాల్ జయంతి వేడుకలను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. భోగ్ బండారోలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సేవాలాల్ మండల కన్వీనర్ కున్సోత్ బిక్కునాయక్, కోకన్వీనర్ చంద్రశేఖర్, సోమన్న, రమేశ్, శ్రీనివాస్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రవీందర్‌నాయక్, బీకోజీనాయక్, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ధరావత్ స్వామినాయక్ ఉన్నారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్: జఫర్‌గఢ్ మండలకేంద్రంలోని గాంధీ సెంటర్‌లో సేవాలాల్ జయంతి వేడుకల్లో లంబాడ హక్కుల పోరాట సమితి నాయకులు, లంబాడ గిరిజనులు హాజరై సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సంఘం రాష్ట్ర నాయకుడు వసంత్‌నాయక్, నాయకులు రవినాయక్, రమేశ్‌నాయక్, శంకర్‌నాయక్, దర్గానాయక్ ఉన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల: మండల కేంద్రంలో సేవాలాల్ ఆలయ స్థలంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనునాయక్, జిల్లా అధ్యక్షుడు గుగులోత్ వీరేశ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు జాటోత్ రాహుల్‌నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ ధరావత్ జ్యోతి రవీంద్రగాంధీనాయక్, తహసీల్దార్ అంజయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ నరేందర్ పవార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిందే రామోజీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు కోటేశ్వర్‌రావు, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, బానోత్ జాంబనాయక్, రాములునాయక్, రాగ్యనాయక్, భూక్యా మంగ్యానాయక్, భూక్యా కిషన్, గుగులోత్ రామ్మూర్తినాయక్, శ్రీనునాయక్, యాకూబ్‌నాయక్ పాల్గొన్నారు.

జనగామ మండలంలో..

జనగామ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. కొర్ర శంకర్, రంగయ్య, జగన్, నర్సింహా, గణేశ్, భిక్షపతి, మంజ్యా, దూబ్లా, హున్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎస్‌బీఎం పెండింగ్ బిల్లుల చెల్లింపుపై శ్రద్ధ వహించాలి

- వివరాలను యాప్‌లో నమోదు చేయాలి
- అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

నెల్లుట్లలో సమీక్షలో అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్

లింగాలఘనపురం, ఫిబ్రవరి 15 : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) లబ్ధిదారుల బిల్లుల చెల్లింపుపై అధికారులు శ్రద్ధ వహించాలని అడిషనల్ కలెక్టర్ పింకేశ్‌కుమార్ ఆదేశించారు. మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిల్లులు పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారుల వివరాలను ఆయా మండలాలకు అందించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 2018 నుంచి ఇప్పటివరకు ఎస్‌బీఎం ద్వారా మరుగుదొడ్లు మంజూరై కట్టుకున్న లబ్ధిదారుల బిల్లుల చెల్లింపు వివరాలను మొబైల్ యాప్‌లో రెండు రోజులల్లో నమోదు పూర్తిచేయాలన్నారు. దీనికి సంబంధించిన శిక్షణను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్‌బీఎం కోఆర్డినేటర్ కరుణాకర్ ఎంపీడీవోలకు, ఎంపీవోలకు వివరించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు వివిధ అంశాలపై అడిషనల్ కలెక్టర్ పలు సలహాలు, సూచనలను అందించారు. ఆర్డీవో మొగులప్ప, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ అడిషనల్ డీఆర్డీవో చంద్రశేఖర్, లింగాలఘనపురం ఎంపీడీవో జలేందర్ రెడ్డి, ఎంపీవో మల్లికార్జున్ పాల్గొన్నారు.

చిల్పూర్‌లో స్పెషల్ ఆఫీసర్ల సమావేశం

చిల్పూరు: మండల కేంద్రంలోని విద్యా వనరుల భవనంలో గురువారం మండలంలోని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ల ప్రత్యేక సమావేశం జరిగింది. మండల పరిషత్ అధికారి బీ శంకర్ మాట్లాడుతూ మండలంలో (ఐహెచ్‌హెచ్ఎల్) స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా మంజూరై బిల్లులు చెల్లించని 317 లబ్ధిదారులకు గ్రామాలవారీగా రెండు రోజుల్లో బిల్లులు చెల్లించి, యాప్‌లో ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలన్నారు. తహసీల్దార్ సరస్వతి, ఎంపీవో మధుసూదన్, ఎంపీవో మోహన్‌రావు, స్పెషల్ అధికారులు డీటీ విమలా వెంకటరమణ, అనేశ్, ఈసీ కిరణ్‌కుమార్, టీఏ చేరాలు, పంచాయతీ కార్యదర్శులు శేషిరెడ్డి, అజిజ్‌పాషా, శ్రీకాంత్, రాంబాబు పాల్గొన్నారు.

క్రీడలతో ఉద్యోగ అవకాశాలు

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బెలిదె వెంకన్న

నర్సంపేట అశోక్‌నగర్ టీమ్‌కు నగదు బహుమతి అందిస్తున్న దాతలు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 15 : క్రీడలతో ఆరోగ్యంతోపాటు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని రూరల్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బెలిదె వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని నమిలిగొండలో ఈనెల 12నుంచి 14వరకు నమిలిగొండ యూత్ ఆధ్వర్యంలో కడియం ఫౌండేషన్ సహకారంతో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ద్వితీయ కబడ్డీ చాంపియన్‌షిప్-2024 క్రీడలు జరిగాయి. ఈ క్రీడల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 80టీమ్‌లు పాల్గొనగా, మొదటి బమహుతి రూ.50వేలు నర్సంపేట అశోక్‌నగర్, రెండోబహమతి రూ.30వేలను జేఎన్ఎస్ హనుమకొండ టీమ్‌లు గెలుచుకున్నాయి. బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్, చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనితా సుధాకర్ బాబు సాయంతో విజేతలకు నగదు బహుమతి అందించారు. బుధవారం జరిగిన కబడ్డీ క్రీడల ముగింపు కార్యక్రమానికి మొదటిబహుమతి రూ.50వేల దాత బెలిదె వెంకన్న ముఖ్య అతిథి హాజరయ్యారు. విజేతలతో పాటు ఆరు స్థానాల్లో నిలిచిన టీమ్‌లకు నగదు బహుమతి, షీల్డ్‌లు అందించారు. సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దిలీప్‌కుమార్, కోల హరికృష్ణ, ఎన్ ప్రభాకర్, పీఈటీలు కబడ్డీ రాజు, గజ్జెల్లి రాజు, చందర్, అశోక్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పరిశీలించిన ఆర్డీవో

ప్రభుత్వ భూమి హద్దులను పరిశీలిస్తున్న ఆర్డీవో

జఫర్‌గఢ్, ఫిబ్రవరి 15: మండలంలోని కోనాయిచలం శివారు ప్రభుత్వ భూమిని స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. సర్వేనంబర్ 161లోని ప్రభుత్వ భూమిని హద్దులు తొలగించారనే సమాచారం మేరకు ఆర్డీవో రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. డిప్యూటీ సర్వేయర్‌తో సదరు భూమి హద్దులను నిర్ణయించేందుకు సర్వే చేయించారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ అనిల్‌బాబు, డిప్యూటీ సర్వేయర్ రాజు, మండల సర్వేయర్ కరుణాకర్ పాల్గొన్నారు.

జనగామ ఎంపీడీవోగా శ్రీనివాసులు

ఎంపీడీవో శ్రీనివాసులు

జనగామ రూరల్, ఫిబ్రవరి 15: జనగామ ఎంపీడీవోగా గార్లపాటి శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన శ్రీనివాసులును ప్రభుత్వం జనగామ ఎంపీడీవోగా బదిలీచేసింది. బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజల సహకారంలో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిశారు.

ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటు

పాలకుర్తి రూరల్, ఫిబ్రవరి 15: ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గట్ల మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ పోలీస్ అధికారిని నియమిస్తామని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. రెండో ఎస్సై యాకూబ్ హుస్సేన్ పాల్గొన్నారు.

గుండెపోటుతో కేబుల్ ఆపరేటర్ మృతి

ఎండీ అహ్మద్(ఫైల్)

లింగాలఘనపురం, ఫిబ్రవరి 15: మండల కేంద్రానికి చెందిన కేబుల్ ఆపరేటర్, బీఆర్ఎస్ మండల నాయకుడు గుండెపోటుతో గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎండీ అహ్మద్ మండల కేంద్రంలో టీవీ కేబుల్‌ను ఏర్పాటు చేసుకుని గ్రామస్తులకు ఏళ్లుగా సేవలు అందిస్తున్నాడు. బుధవారం రాత్రి ఛాతిలో నొప్పిగా ఉందంటూ కుటుంబ సభ్యులకు తెలుపగా, జనగామ, హైదరాబాద్‌కు చికిత్స కోసం తీసుకెళ్లారు. చికిత్సపొందుతూ తెల్లవారుజామున 4గంటలకు మృతిచెందాడు. మృతుడికి భార్య, వివాహమైన కూతురు, కుమారుడు ఉన్నారు. దీంతో మండల వ్యాప్తంగా విషాదం నెలకొంది. బీఆర్ఎస్ మండల ప